# నిద్రలేకుండా పనిచేస్తున్నాను

- పాలమూరు అభివృద్ధిని విశ్వవ్యాప్తం చేసుకుందాం
- నేటి సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి
- మాయమాటలు చెప్పే వారితో జాగ్రత్తగా ఉండాలి
- ప్రగతిని గమనించి ఓటు వేయండి
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్


ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్


అల్లీపూర్‌లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను భుజాన ఎత్తుకున్న గ్రామస్తులు

మహబూబ్‌నగర్, నవంబర్ 21 : ఎన్నో యేండ్లుగా అభివృద్ధికీ దూరంగా ఉన్న మన మహబూబ్‌నగర్ అభివృద్ధిని విశ్వవ్యాప్తంగా పేరుప్రఖ్యాతులు వచ్చేలా సమిష్టిగా కృషి చేస్తు ముందుకు అడుగులు వేద్దామని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ మంత్రి చంద్రశేఖర్, బీఆర్‌ఎస్ నాయకులు ఇబ్రహీంతోపాటు పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎవరో వచ్చి ఎదో చేబితే తమ ఓటు హక్కును ఎలా పడితే అలా వేయకూడదని, గడిచిన పదేండ్ల సమయంలో బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధిని మదిలో ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. మన్యంకోండ రోప్‌వేతోపాటు మహబూబ్‌నగర్ చుట్టు రింగ్‌రోడ్డు, మినీట్యాంక్‌బండ్ అభివృద్ధి, జంగల్ సఫారీ పార్కు, కేసీఆర్ ఏకో అర్బన్ పార్కుతోపాటు అనేక అంశాలలో మహబూబ్‌నగర్‌ను విశ్వవ్యాప్తంగా గుర్తింపు తీసుకువచ్చేందుకుగానూ ఎంతో కృషి చేస్తున్నామని వివరించారు. నిర్లక్ష్యం అనే మాటకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలుపాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేసుకునేందుకు చాలా మంది దూరంగా ఉండేవారని, నేడు వేలాది మందికి వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. మహబూబ్‌నగర్ అభివృద్ధి కోసం అందరి మేధావులతో చర్చించి మరింత అభివృద్ధి సాగేందుకు సీఎం కేసీఆర్‌ను ఏమి అడుగాలో వాటి అన్నింటిని సాధించుకునేందుకు సీఎంకే సాధాభివందనం చేసైనా అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేద్దామన్నారు. సీఎంరిలీఫ్ పండ్ ద్వారా మన నియోజకవర్గంలో రూ.24 కోట్లు నిధులను ప్రత్యేకంగా వారంలో మూడు మార్లు సీఎం కేసీఆర్ దగ్గరకు వెళ్లి సంతకం చేసుకుని అందించడం జరిగిందని తెలిపారు. గతంలో మహబూబ్‌నగర్ ఎంపీగా ఉన్న సీఎం కేసీఆర్, పాలమూరు పచ్చబడిన తరువాత హెలిక్యాప్టర్ ద్వారా మన దగ్గరకి వస్తున్నారని, పై నుంచి చూస్తే చేసిన అభివృద్ధి చూసి సీఎం కేసీఆర్ ఎంతో సంతోషపడుతారని తెలిపారు. జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానం నుంచి మధ్యాహ్నం 2:45 గంటలకు హెలిక్యాప్టర్ నుంచి దిగి సమీపంలో ఉన్న బాలుర కళాశాల మైదానంలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు విచ్చేయనున్నారని తెలిపారు. పలువురు ప్రముఖులను సీఎం కేసీఆర్‌తో పరిచయం చేసుకుంటు మహబూబ్‌నగర్ అభివృద్ధికి ఏమి కావాలో అడిగి మునుముందు సీఎం కేసీఆర్ నుంచి హామీ తీసుకుందామని తెలియజేశారు. నియోజకవర్గ ప్రజలు బారీ స్థాయిలో మహబూబ్‌నగర్‌కు చేరుకొని ఘనంగా స్వాగతం పలుకుదామని పిలుపునిచ్చారు.


అల్లీపూర్ గ్రామ ప్రచారంలో నాగలిని చూపుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

### అభివృద్ధిని గమనించండి

ఒక తెల్లని పేపర్ తీసుకుని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్‌తోపాటు ఇతర పార్టీలు ఎన్ని సంవత్సరాలు అధికారంలో ఉన్నాయి ? అవి చేసిన అభివృద్ధి ? బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చి గడిచిన పది సంవత్సర అభివృద్ధిని పూర్తిస్థాయిలో చేసిన ప్రతి అభివృద్ధి అం శాలను రాసుకుని చూడాలని అప్పుడు బీఆర్‌ఎస్ ఎంత శ్రమిస్తే గింత అభివృద్ధి జరిగింది? అని ప్రతి గుండెకు తెలుస్తుందన్నా రు. మన మహబూబ్‌నగర్ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పలు దేశాలలో ఉన్న వివిధ కంపెనీలను తీసుకువచ్చి మహబూబ్‌నగర్‌ను అభివృద్ధి చేసేలా కృషి చేస్తున్నామన్నారు.

### వారి అభివృద్ధి కోసమే ఆరాటం..

ప్రజలకు మంచి చేయడం వారి ఆరాటం కాదని, కేవలం వారి అభివృద్ధి కోసమే అడుగులు వేస్తున్నారని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ప్రజలకు మంచి చేయాలనే తపన ఉన్న నేతలు ఆయా పార్టీల్లో లేరని, కేవలం వారి ప్రయోజనాల కోసమే ప్రశాంతంగా ఉన్న ప్రాంతాల్లోకి వచ్చి మతకల్లోలు సృష్టించేందుకు తహ తహ లాడుతున్నారని తెలిపారు. మయ మాటలను ఎవరు నమ్మకూడదని, చేసిన అభివృద్ధి చూసి మన ప్రాంతం ఎలా అభివృద్ధి సాగిస్తుందని అలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని ప్రతి బిడ్డకు ఉపాధి, ఉద్యోగం కల్పించేలా కంపెనీలను తీసుకువచ్చి ప్రత్యేకంగా వారి సంక్షేమం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. విదేశాలల నుంచి ఎంతో మంది ముందుగానే వచ్చి మేము మీతో ఉంటాం.. మీ గెలుపునకు మా మద్దతు పూర్తిస్థాయిలో అందించి అప్పుడు వెళ్తామని చెబుతున్నారని, అందరి సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకుని ముందుకు సాగుతామని తెలియజేశారు.

### కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కష్టాలే..

పాలమూరు, నవంబర్ 21 : కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే వచ్చేవి కష్టాలేనని, బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధిని, పథకాలను చూసి ప్రజలు కారుగుర్తుకు ఓటు వేయాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం మహబూబ్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రూరల్ మండలంలోని అల్లీపూర్, ధర్మాపూర్, చౌదర్‌పల్లి గ్రామాల్లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు మంత్రికి పూలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి దేశాన్ని కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాంతాన్ని తీవ్రంగా నిర్లక్షం చేసిందని అగ్రహ వ్యక్తం చేశారు. అధికారంలోకి రాకముందు రైతుల పరిస్థితి ఎలా ఉండేది ఇప్పుడు ఎంత అద్భుతంగా మార్చమో ఒకసారి ఆలోచించాలన్నారు. కాంగ్రెస్ పాలనలో ఉచిత 24గంటల ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. రైతుబంధు, రైతుబీమా ఎందుకు ఇవ్వలేదని ప్రచారానికి వచ్చిన వారిని నిలదీయాలని పేర్కొన్నారు. అనారోగ్యం బారిన పడిన సందర్భంలో వేలాది మందిని చికిత్స అందించి ప్రాణాలు కాపాడామన్నారు. ప్రజలకు సేవ చేయడమే కాకుండా అండంగా నిలబడిన తనకు ఈ ఎన్నికల్లో ప్రజలు ఘన విజయం అందించాలని కోరారు. అదేవిధంగా బీజేపికి చెందిన మాజీ ఎంపీ ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆయన కుమారుడు ఈ ప్రాంతానికి చేసింది ఏమి లేదన్నారు. బీజేపీ తరపున రెండున్నరేళ్ల ఎమ్మెల్యేగా పనిచేసి ఒక్క పని చేయని వ్యక్తి ఇప్పుడు రాత్రికి రాత్రి పార్టీ మారి కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేస్తున్నాడని పేర్కొన్నారు. ఈ పదేండ్లల్లో తాను చేసిన అభివృద్ధిని గొప్పగా చెప్పుకుంటానని అందుకే ఓ పుస్తక రూపంలో ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కారుగుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు.

కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొరమోని నర్సింహులు, వైస్ చైర్మన్ తాటి గణేశ్, మూడా చైర్మన్ గంజి వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ రహెమాన్, గొర్రెల కాపారుల సంఘం జిల్లా అధ్యక్షుడు శాంతయ్యాయాదవ్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్‌యాదవ్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు కృష్ణమోహన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేశ్వర్, నేతలు అన్వర్‌పాషా ఉన్నారు.

# కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దు

- కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు తప్పవు
- బీఆర్‌ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి
- భూగర్భ వనరులు, గనుల శాఖల మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి

మద్దూర్ (కొత్తపల్లి), నవంబర్ 21 : కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు తప్పవని భూగర్భ వనరులు, గనుల శాఖల మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి తెలిపారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలంలోని నందిపహాడ్, లక్కాయపల్లి, పల్లెర్ల గ్రామాల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికలప్పుడే వచ్చి మభ్యపెడుతున్న కాంగ్రెస్ నేతల కల్లబొల్లి మాటలను నమ్మొద్దని కోరారు. రైతులకు 24 గంటల కరెంట్ ఇచ్చే బీఆర్‌ఎస్ పార్టీ కావాలా అనే విషయాన్ని ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. నిత్యం ఇంటి ముందు తిరిగే నరేందర్‌రెడ్డి లాంటి వ్యక్తి ఎమ్మెల్యేగా ఉంటేనే సమస్యలుండవన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు చెల్లుబాటయ్యే ప్రసక్తే లేదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ డైరెక్టర్ సలీం, మాజీ జెడ్పీటీసీ బాల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ సభకు ఏర్పాట్లు పూర్తి

- కేసీఆర్ సభా ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే పట్నం


సభా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కోస్గి, నవంబర్ 21 : ఎన్నిల ప్రచారంలో భాగంగా సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కోస్గి పట్టణంలోని లక్ష్మినర్సింహా ఫంక్షన్‌హాల్ గ్రౌండ్‌లో బుధవారం 12 గంటలకు సీఎం కేసీఆర్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, భూగర్భ, గనుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, కాసాని జ్ఞానేశ్వర్ విచేయుచున్నారని నియోజకర్గ బీఆర్‌ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు హాజరు కావాలని కోరారు. అనంతరం సభా స్థలాన్ని స్టేజీని, హెలిప్యాడ్‌ను పరిశీలించారు.

### సీఎం కేసీఆర్ పర్యటనకు పటిష్ట బందోబస్తు

సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కోస్గి మండలంలో సీఎం కేసీఆర్ పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్పీ యోగేశ్ గౌతమ్ అన్నారు. బుధవారం కోస్గిలో ఆయన పర్యటించి మాట్లాడారు. ఎలాంటి అవంఛనీయ ఘటనలు జరగకుండా మొత్తం 200మంది పోలీస్ అధికారులను, సిబ్బందిని బందోబస్తుకు పకడ్బందీగా ఏర్పాటు చేస్తునమన్నారు. అనంతరం హెలిప్యాడ్‌ను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు, డీఎస్పీలు సత్యనారాయణ, వెంకటేశ్వర్‌రావు, సీఐ జనార్దన్‌రెడ్డి, ఎస్సైలు శ్రీనివాసులు, నరేశ్ పాల్గొన్నారు.

# వైభవంగా కురుమూర్తి బ్రహ్మోత్సవాలు

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), నవంబర్ 21 : చిన్న చింతకుంట మండలం అమ్మాపూర్ గ్రామ సమీపంలో సప్తగిరులపై ఉన్న కాంచన గుహలో కొలువు దీరిన వేంకటేశ్వరస్వామి ప్రతిరూపమైన కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం ఉదయం ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామి దర్శనానికి బారులు దీరారు. ఆలయ ప్రాంగణంలోని పుష్కరిణిలో పుణ్య స్నానాలు ఆచరించి, కొత్త కుం డల్లో పచ్చిపులుసు అన్నం, పాయసము త యారు చేసి నైవేద్యాలు సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. జాతరలో ఉన్న దుకాణాల్లో మిఠాయిలు, చిన్న పిల్లల ఆటవస్తువులు కొనుగోలు చేశారు. జాతర ప్రాంగణమంతా సందడిగా మారింది.


కురుమూర్తి జాతరలో కొండకు వెళ్తున్న భక్తులు


స్వామి వారికి దాసంగం సమర్పిస్తున్న భక్తులు


రాజగోపురం ద్వారా దర్శనానికి బారులు దీరిన భక్తులు